# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

క్రైస్తవ తెలుగు మాసపత్రిక

SEPTEMBER - 2003

## సత్యవాణి - టి.వి. స్పందన

"బ్రదర్ జాషువా గూటం గార్కి, మీరు టి.వి.లో ఇచ్చే వాక్య పరిచర్య మమ్మును ఎంతగానో ఆకర్షించుటయేకాదు గాని మమ్మును క్రీస్తువైపు మరింత దగ్గరకు రప్పించింది. మీరు ఇచ్చే వాక్య సందేశం మా కుటుంబ సభ్యులందరికీ ఎంతో ఇష్టం. మీ ఆరోగ్యం బాగుండాలని ఆకృప గల దేవుని ఎల్ల వేళలా ప్రార్థిస్తున్నాము"

- జి. రవికుమార్, ద్వారకా తిరుమల, ప॥గో॥ జిల్లా.

"ప్రభువునందు దైవ జనులు గూటం జాషువా గారికి వందనములతో వ్రాయునది: అయ్యా, మీ ప్రసంగము వినుటకు చాల బాగున్నది. గంతులు అరుపులు లేవు. తేజ టి.వి.లో మీ మంచి ప్రసంగాల కొరకు ఎదురు చూస్తుయుంటాము. మాది హిందు సాంప్రదాయం. బైబిలు జ్ఞానం కొరకు ఆశిస్తుయున్నాము. మా కొరకు ప్రార్థించండి".

- వి. కృష్ణ, తొండవరం, బండార్లంక, తూ॥గో॥ జిల్లా.

"దేవునికి యుగ యుగములకు మహిమ కలుగునుగాక, ఆమేన్. క్రీస్తు నందు ప్రియులు జాషువా గూటం గార్కి వందనములు: అతిశయపడుట నాకు తగదు గాని అతిశయపడవలసి వచ్చినది. సత్యవాణి ద్వారా సత్య సువార్త టి.వి. ప్రోగ్రామ్స్ వల్ల అనేకులు సత్యము తెలుసు కొనుచున్నారు. ప్రతి శనివారం ఉదయం 6:30 గంటల కొరకు ఎంతో ఆసక్తితో ఎదురు చూచుచున్నాము. మా అనుదిన ప్రార్థనలో జ్ఞాపక ముంచుకొనుచున్నాము. క్రీస్తు సంఘాలలో తెలియ జేయు చున్నాము".

- వి. డేవిడ్‌రాజు, కనిగిరి, ప్రకాశం జిల్లా.

"ప్రభువునందు అత్యంత ప్రియులైన జాషువా గూటంగార్కి హృదయ పూర్వక నమస్కారములు. అయ్యా, మీరు పంపిన పుస్తకములు ఎంతో విలువగలవి. ఎంత ఆత్మీయ సత్యాలు వ్రాయబడినవో! నేను లంబాడీల మధ్య పనిచేయుచున్నాను. మీరు పంపిన సత్య సందేశములు వారికి చెప్పటకు ఎంతో ఉపయోగ కరముగా ఉన్నాయి".

- S. R. K. కుమార్; కొల్లూరు, గుంటూరు జిల్లా.

"నేను ప్రతిశనివారం జాషువా అయ్యగారి ప్రసంగమును తప్పకుండా వింటాను. నిరూపణలతోను, సంబంధింత రిఫెరున్స్

# సత్యవాక్కు

**THE WORD OF TRUTH**



P.O. Box-80, Kakinada, A.P. 533 001

Ph : 0884 - 2363722

Editor :

**Joshua Gootam**



*Pleading for Restoration of First Century Christianity*

సంపుటిక 24 | సెప్టెంబర్ 2003 | సంచిక 2


## ప్రభు రాత్రి భోజనము

*(The Lord's Supper)*

క్రైస్తవారాధనలో పాటలు పాడుట, ప్రార్థన చేయుట, వాక్యమును వినుట, కానుకలిచ్చుట ఎంత ప్రాముఖ్యమో అట్లే ప్రభురాత్రి భోజనము నందు పాలు పొందుట కూడ అంతే ప్రాముఖ్యమై యున్నది. సత్యారాధనలో 5 అంశములు జరిగించవలెను. ఆదిమ క్రైస్తవులు "అపొస్తలుల బోధయందును, సహవాస మందును, రొట్టె విరుచుట యందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి" యని అపొ.కా. 2:42 చెప్పచున్నది. రొట్టె విరుచుటను లేక ప్రభురాత్రి భోజనమును వారు ప్రతి ఆదివారమున చేయుచుండిరి. "ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పడు పౌలు మరునాడు వెళ్లనై యుండి వారితో ప్రసంగించుచు అర్థరాత్రి వరకు విస్తరించి మాటలాడు చుండెనని" అపొ.కా. 20:7లో వ్రాయబడియుండుట మనము చూడగలము.

ప్రభురాత్రి భోజనమనగా యేమి? అని మీరడుగ వచ్చును. అది ఒక ఆత్మీయవిందు. యేసుక్రీస్తు సిలువవేయబడకముందు తన జ్ఞాపకార్థముగా ఆయన శిష్యులకిచ్చిన ఒక నిర్మల చిహ్నమది. అది ఆయన తన సంఘమైన రాజ్యములో స్థాపించిన ఒక ఆత్మీయ సంస్థ. యూదుల ఆచార ప్రకారము పులియని రొట్టెల పండుగలో మొదటి దినమందు, యేసుక్రీస్తు తన శిష్యులతో పస్కాను భుజించుచుండగా యేసుక్రీస్తు ప్రభురాత్రి భోజనమును తన శిష్యుల కిచ్చెను. ఆ సందర్భమును మత్తయి ఇట్లు వివరించెను: "వారు భోజనము చేయుచుండగా యేసు ఒక రొట్టె పట్టుకుని, దాని నాశీర్వదించి, విరిచి తన శిష్యులకిచ్చి - మీరు తీసికొని తినుడి; ఇది నా శరీరమని చెప్పెను. మరియు ఆయన గిన్నె పట్టుకుని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము. నా తండ్రి రాజ్యములో మీతోకూడ నేను ఈ ద్రాక్షరసము క్రొత్తదిగా త్రాగుదినము వరకు, ఇకను దానిని త్రాగనని మీతో చెప్పుచున్నాననెను" (మత్తయి 26:26-29).

యేసు ప్రభువు ఆ రాత్రి భోజనమును తన శిష్యులకిచ్చుసరికి ఆయన రాజ్యము లేక సంఘము ఇంకను స్థాపించబడలేదు. గాని ఆయన పునరుత్థానుడైన తరువాత పెంతెకోస్తు అను పండుగ దినమున ఆయన సంఘము లేక రాజ్యము స్థాపించబడినట్లు ఇదివరకే మనము తెలిసికొని యుంటిమి. గనుక ప్రభువు, ఈ ప్రభురాత్రి భోజనమును తన రాజ్యములో లేక సంఘములో యుంచెను.

ప్రభురాత్రి భోజనము నందు రొట్టె, ద్రాక్షారసము అను రెండు అంశములున్నవి. ప్రతి క్రైస్తవుడు ప్రతి ఆదివారమున ఆ రొట్టెను తిని, ద్రాక్షారసమును పానము చేసి ప్రభువును జ్ఞాపకముంచుకొనవలెను.

ప్రభురాత్రి భోజనము ఒక స్మారక చిహ్నమైయున్నది. యేసుప్రభువు యొక్క మరణ, సమాధి, పునరుత్థానములను మనము జ్ఞాపకముంచు కొనుట కీయబడిన ఒక సంస్థ అది. రొట్టెను భుజించునపుడు మానవుల పాప ప్రాయశ్చిత్తార్థమై గాయపర్చబడిన యేసుక్రీస్తు శరీరమును జ్ఞాపకము

తెచ్చుకొనవలెను. అట్లే ద్రాక్షారసమును పానము చేయునపుడు పాపక్షమాప
నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడిన యేసుక్రీస్తు యొక్క పవి
రక్తమును జ్ఞాపకము తెచ్చుకొనవలెను. "నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీని
చేయుడి" యని యేసు చెప్పెను.

యేసుక్రీస్తు మరణించక మునుపు ప్రభురాత్రి భోజనమును స్థాపించె
గాని తన శిష్యులు దాని నాచరించుట కొరకు ఆయన రాజ్యము వచ్చువర
కనిపెట్టవలెనని ఆయన చెప్పెను. ఆయన సంఘము స్థాపించబడిన తరువా
అపొస్తలుడైన పౌలు దాని నాచరించు విధానమును 1 కొరింథి 11:2
29లో ఇట్లు వివరించియున్నాడు: "ప్రభువైన యేసు తాను అప్పగింపబ
రాత్రి యొక రొట్టెను ఎత్తుకుని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి, దానిని విరిచ
యిది మీ కొరకైన నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీని
చేయుడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్ర
ఎత్తుకొని-- యీ పాత్ర నా రక్తము వలనైన క్రొత్త నిబంధన; మీరు దీనిలోని
త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పె
మీరు ఈ రొట్టెను తిని ఈ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువర
ఆయన మరణమును ప్రచురించుదురు. కాబట్టి యెవడు అయోగ్యము
ప్రభువుయొక్క రొట్టెను తినునో లేక ఆయన పాత్రలోనిది త్రాగునో, వా
ప్రభువుయొక్క శరీరమును గూర్చియు, రక్తమును గూర్చియు
అపరాధియగును. కాబట్టి ప్రతిమనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలె
ఆలాగుచేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను".

ప్రతి క్రైస్తవుడు ప్రభు రాత్రి భోజనములో ప్రతి ఆదివారము నా
పాలుపొందుటకు ఆసక్తి కలిగియుండవలెను. అందు పాలు పొందుట ద్వా
క్రైస్తవునికి క్రీస్తుతోను, ఆయన సంఘముతోను ప్రగాఢమైన సహవాస
ఏర్పడును. ప్రభువు బల్లలో పాలుపొందుట యేసుక్రీస్తు యొక్క శరీర, రక్తమ
మేలులలో పాలుపొందుటయే. "మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోని
త్రాగుట క్రీస్తురక్తములో పాలుపుచ్చు కొనుటయే గదా? మనము విరు
రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలు పుచ్చుకొనుటయే గదా? వ
మందరము ఆ యొకటే రొట్టెలో పాలు పుచ్చుకొనుచున్నాము; రొట్టె యొక్క

గనుక అనేకులమైన మనము ఒక్క శరీరమై యున్నాము" అని 1 కొరింథి 10:16లో అపొ.పౌలు వ్రాసెను. కాబట్టి ప్రభురాత్రి భోజనము ద్వారా క్రీస్తులో లీనమవు అవకాశము క్రీస్తుయొక్క ఆత్మీయ శరీరమైన ఆయన సంఘమునకు (కొలస్స 1:18) మాత్రమే యున్నది. ప్రభురాత్రి భోజనము ద్వారా క్రైస్తవులు యేసుక్రీస్తు యొక్క మరణ పునరుత్థానములను జ్ఞాపకముంచు కొనుటయేగాక, ఆయన మరల తిరిగి రాబోవుచున్నాడని ప్రకటింతురు. మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు అని పౌలు చెప్పెను. యేసుక్రీస్తు సువార్త సర్వలోకమునకు ప్రకటింపబడవలెనని ఆయన కోరెను. (మార్కు 16:15, 16). ప్రభురాత్రి భోజనము ద్వారా ప్రతి క్రైస్తవుడు ఆ సువార్తను ఆయన రెండవ రాకడను ప్రకటించవీలగును. అందువలననే "కొందరు మానుకొనుచున్నట్టుగా సమాజముగా కూడుట మానక, ఒకని నొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచినకొలది మరియెక్కువగా ఆలాగు చేయుచు........ ఒకనినొకడు పురికొల్పవలెను" అని హెబ్రీ 10:25లో పౌలు క్రైస్తవులను హెచ్చరించుచున్నాడు.

ప్రభురాత్రి భోజనమును ఎంతకాలమున కొకసారి మనము ఆచరించ వలెను? ఆదిమ క్రైస్తవులు రొట్టె విరుచుటలో యెడతెగక యుండిరి యని మనము ఇదివరకే గమనించాము (అపొ.కా. 2:42). వారు ఆదివారమున రొట్టె విరుచుటకు ప్రత్యేకముగ కూడుకొనిరి యని అపొ.కా. 20:7లో మనము చూచాము. గనుక ఈనాడు మనమును ప్రతి ఆదివారము రొట్టె విరువవలెను. క్రొత్త నిబంధన సంఘస్థులు ప్రతి ఆదివారమున ప్రభురాత్రి భోజనమునందు పాలు పొందుచుండిరి యని పురాతన సంఘ చరిత్రకారులు కూడ సాక్ష్యమిచ్చుచున్నారు. అయితే నెల కొకసారిగాని, ఏదో ఒక శుక్రవారము నాడుగాని చేయవచ్చునని బోధించువారు, అట్లాచరించువారు యున్నారు. అయితే వారు లేఖనముల నెరుగక పొరబడుచున్నారు. (మత్తయి 22:29). క్రొత్త నిబంధన ఆరాధనను పునరుద్ధరించవలెనంటే ప్రభురాత్రి భోజనమునకు తగిన ప్రాధాన్యతను ప్రతి ఆదివారమున ఒసగుట మంచిది. అది దేవుని ఏర్పాటేగాని మరియే మానవునిదికూడ కాదు.

ప్రత్యేకింపబడిన ఒక తరగతివారే ప్రభురాత్రి భోజనమును జరిగించ వచ్చును అని అనేకులు సాధారణముగ తలంచెదరు. దేవుని వాక్యమయితే అట్టి భేదములను క్రైస్తవులలో సూచించుటలేదు. గనుక క్రీస్తును ధరించు కొనియున్న ప్రతి క్రైస్తవుడును ప్రభురాత్రి భోజనమును ఆరాధనలో పంచిపెట్టవచ్చును. ప్రతి క్రైస్తవుడును పరిశుద్ధ యాజకుడని భక్తుడైన పేతురు వ్రాయుచున్నాడు (1 పేతురు 2:5, 9).

క్రైస్తవులు ప్రభువు బల్లపైనున్న రొట్టెను తిని, ద్రాక్షారసమును త్రాగినప్పడా రొట్టె ద్రాక్షారసములు నిజముగా క్రీస్తుయొక్క రక్తమాంసములవలె మారిపోవు నని బోధించు అబద్ధ బోధకులు లేకపోలేదు. రొట్టె ద్రాక్షారసములు యేసు క్రీస్తు యొక్క శరీరమునకు, రక్తమునకు గురుతుగా, జ్ఞాపకార్థముగానే ఈయబడెను. రొట్టెను తినునపుడు నా శరీరమును జ్ఞాపకముంచుకొనుడి అని యేసు చెప్పెను. ద్రాక్షారసమును త్రాగునప్పడు నా రక్తము జ్ఞాపకముంచు కొనుడి అని ఆయన చెప్పెను. గనుక ఆయన చెప్పినట్లు మనము చేయవలెను. అట్లుగాక మానవకల్పిత బోధలను బట్టి ప్రభురాత్రి భోజనము నాచరించిన యెడల అది అయోగ్యముగా ఆచరించినట్లగును. "కాబట్టి యెవడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో, వాడు ప్రభువుయొక్క శరీరమును గూర్చియు, రక్తమును గూర్చియు అపరాధి యగును" అని పరిశుద్ధాత్ముడు హెచ్చరించుచున్నాడు.

కేవలము క్రైస్తవులకు మాత్రమే ప్రభురాత్రి భోజనములో పాలు పొందు అవకాశము కలదు. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్నుతాను పరీక్షించు కొనవలెను. యేసు ప్రభువునందు పూర్తిగా విశ్వసించి నీ పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుటద్వారా నీవు క్రీస్తులోనికి రావచ్చును. "ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము" అని యేసుక్రీస్తు సెలవిచ్చు చున్నారు. నీవింకను క్రైస్తవుడవు కాని యెడల యేసుక్రీస్తును నీ జీవితము లోనికి ఆహ్వానించుటకు నేటికంటే మిన్నయైన తరుణము మరేమున్నది?

# కలల ద్వారా నేడు దేవుడు మాట్లాడుచున్నాడా?

***(Does God Speak in Dreams Today ?)***

పాత నిబంధన లేఖనములలో దేవుడు కలల ద్వారా పలు మారులు ాట్లాడెను. ఇస్సాకు రిబ్కాలు భార్యభర్తలని దేవుడు కలద్వారా అబీమెలెకుకు క కలద్వారా తెలియ జేసెను (ఆది.కా. 31:10-13). ఫరో రాజు యొక్క ానదాయకుల అధిపతి, భక్ష్యకారుల అధిపతి యొక్క కలల భావమును ఆయన యోసేపుకు తెలియజేసెను (ఆది.కా. 40:5-9). ఫరో కలయొక్క ావమును కూడ ఆయన యోసేపుకు తెలియజేసెను (ఆది.కా. 41). రాజు ఒన కలయొక్క భావమును దేవుడు దానియేలుకు తెలియజేసెను ానియేలు 2).

అయితే సాధారణముగా వచ్చుకలలు, దేవుడు బయలుపరచు కలలను ార్చి ఒక నిశితమైన హెచ్చరిక చేయబడెను: "కల కనిన ప్రవక్త ఆ కలను ప్పవలెను; నా వాక్కు ఎవనికుండునో వాడు సత్యమును బట్టి నా మాట ప్పవలెను. ధాన్యముతో చెత్తకు ఏమి సంబంధము? యిదే యెహోవా ాక్కు" (యిర్మీ 23:28). ఇంకొక మాటలో నీకొక కల వస్తే దానిని కల నియే చెప్పు, గాని దానిని దేవుడు బయలు పర్చాడని చెప్పకు. అయితే వుని వాక్యము కల ద్వారా లేక దర్శనము ద్వారా ఎవనికి బయలు పరచ డెనో అతడు (యోసేపు, యెషయా, దానియేలు మొదలగువారు) దానిని వుని వాక్యమనియే చెప్పవలెను. అయితే మామూలుగా కల కనినవాడు ానిని కల అనియే చెప్పవలెను.

అయితే నేటి సంగతి యేమిటి? మానవ జాతితో దేవుడు ఇప్పుడు ట్లు మాట్లాడుచున్నారు? ఇంకా కలల ద్వారా మాట్లాడుచున్నారా? ఈ మధ్య మెరికాలో ఒక స్కూలు ఆవరణలో దుండగుడు ప్రవేశించి పిస్తోలుతో కొంత ందిని చంపాడు. అట్లు చేయుమని దేవుడు కలలో అతనికి చెప్పాడని ఆ రస్థుడన్నాడు! అది నిజం కాదని మనకు తెలుసు. అయితే కలలో మనకు ెప్పింది దేవుడా లేక సాతానా? మనకెట్లు తెలుసు? ఆ కల మన మనస్సులో

ఉద్భవించినదో కాదో మనం ఎట్లు చెప్పగలం?

దీనిని గమనించుము: "పూర్వకాలమందు నానా సమయములలోను, నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మనపితరులతో మాటలాడిన దేవుడు, ఈ దినముల అంతముందు కూమారుని ద్వారా మనతో మాటాలాడెను. ఆయన ఆ కూమారుని సమస్తమునకు వారసునిగా నియమించెను". (హెబ్రీ 1ం1-2). జాగ్రత్తగ దీనిని గమనించుము. పూర్వకాలమందు దేవుడు (ఆదామునుండి యేసుక్రీస్తు వరకు) నానా విధములుగా మాట్లాడెను. గాని ఆ పద్ధతిని ఆయన ఇప్పడు మార్చివేసారు. ఏలయనగా ఈ దినముల అంతమందు ఆయన కుమారుని ద్వారా మనతో మాటలాడెను! అంటే ఆయన నేడుకూడా కలలు, దర్శనముల ద్వారా మాట్లాడుచున్నారా? గమనించుదాం.

యేసు ప్రభువు అపొస్తులులతో తన తండ్రి యొద్దకు వెళ్లిపోవుచున్నానని, గాని వారిని నడిపించుటకు పరిశుద్ధాత్మని పంపెదనని వాగ్దానము చేసెను. "మీ మాట వినువాడు నా మాట వినును, మిమ్మును నిరాకరించువాడు నన్ను నిరాకరించును, నన్ను నిరాకరించువాడు నన్ను పంపిన వానిని నిరాకరించునని" ఆయన వారితో చెప్పెను (లూకా 10:16; 12:12). " ఆదరణ కర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును" (యోహాను 14:26). "అయితే ఆయన, అనగా సత్య స్వరూపియైన ఆత్మ వచ్చినప్పడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును" అని ఆయన వారికి చెప్పెను (యోహాను 16:13).

ఆ నడిపింపు యొక్క ఫలితం యేమిటి? అపొ.పౌలు దానికిట్లు జవాబు చెప్పచున్నాడు: "ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకేగాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? అలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకేగాని మరి ఎవనికిని తెలియవు. దేవునివలన మనకు తెలియజేయ బడిన వాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మనుగాక దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొంది యున్నాము. మనుష్యజ్ఞానము నేర్పు మాటలతోగాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో

సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించు చున్నాము" (1 కొరింథి 2:11-13). యిది మనం అపార్ధము చేసికొనలేకంత విపులముగా యున్నది. మనం యేమి తెలిసికోవాలని దేవుడు కోరుచున్నారో నేడు మనకెట్లు తెలియును? "ఆత్మ నేర్పు మాటలతో" మనం తెలిసికోగలం. దేవుడు తన చిత్తాన్ని నేడు కలలద్వారా బయలు పర్చుచున్నారా? నేడు కలల ద్వారా మనలను హెచ్చరించు చున్నారా? లేనే లేదని బైబిలు చెప్పచున్నది! ఆయన తనచిత్తాన్ని నేడు ఆత్మ నేర్పు మాటలతో(లో) బయలు పరచి యున్నారు. వాటిని అపొస్తలులు మనకొరకు గ్రంధస్థం చేసి యున్నారు.

1థెస్స 2:13లో అపొ.పౌలు ఇట్లు విశదీకరించాడు: "ఆ హేతువు చేతను మీరు దేవుని గూర్చిన వర్తమాన వాక్యము మావలన అంగీకరించినప్పడు, మనష్యుల వాక్యమని ఎంచక అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని దానిని అంగీకరించితిరి గనుక మేము మానక దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. ఆ వాక్యమే విశ్వాసులైన మీలో కార్యసిద్ధి కలుగ జేయుచున్నది". నేడు దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా మనతో మాట్లాడుచున్నారు. ఆయన కుమారుడు తన అపొస్తలుల ద్వారా మాట్లాడు చున్నారు. వారు పరిశుద్ధాత్మచే నడిపించబడినవారు. పరిశుద్ధాత్మ ప్రేరణ కలిగి అపొస్తలులు గ్రంధస్థము చేసిన లేఖనముల ద్వారా తప్ప వేరే విధముగా ఈరోజు ఎవరితోను మాట్లాడుట లేదు. గమనించుకొనుము.

-క్లెమ్ తుర్మన్

సత్యవాణి రేడియో కార్యక్రమాలను ఆది, సోమ, బుధ, గురువారల్లో మధ్యాహ్నం 2:00 గంటలకు రేడియో శ్రీలంక ద్వారా వినండి. మీ బంధుమిత్రులకు విన్పించండి !!

# ఆత్మీయ నాశనమునకై వేచియున్న గురుతులు

## ( Impending Signs of Spiritual Doom)

మన ఆరోగ్య పరిస్థితిని తెలిసికొనుటకు గాను తరుచు మనం వైద్యుని దగ్గరకు వెళ్లుచుందుము. అతడు కొందరికి దుర్వార్తను వినిపించును. అది ఒక్కోసారి సంభవింపబోవు మరణవార్త కావచ్చును. యిట్టి వార్త వినిన వారి జీవితాల్లో దు:ఖఛాయలు అలుముకొనును. అయితే మనందరం పరమ వైద్యుని దగ్గరకు వెళ్లవలెను. ఆయన దగ్గరకు వెళ్లిన వారనేకులు తమకు సంభవింపబోవు ఆత్మీ నాశనమును సూచించు లక్షణములు కలిగి యున్నారని తెలిసికొందురు. అయితే ఆత్మీయ నాశనమునకై వేచియున్న గురుతులేమిటి?

సిలువ యొక్క కధనము నిన్ను కదలించకపోతే ఆత్మీయ నాశనము క్షితిజముపైనే యున్నదని గమనించుకోవచ్చును. ప్రవక్తయైన యెషయా ఇట్లు పలికెను : "నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. మన వ్యసనములను వహించెను. అయినను మొత్తబడినవానిగాను దేవుని వలన బాధింపబడినవానిగాను శ్రమనొందిన వానిగాను మనమతనిని ఎంచితమి. మనయతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపరచబడెను. మన దోష ములను బట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్ధమైన శిక్ష అతని మీదపడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది. మనమందరము గొర్రెలవలె త్రోవ తప్పిపోతిమి. మనలో ప్రతివాడు తనకిష్టమైన త్రోవకు తొలిగెను. యెహోవా మనయందరి దోషమును అతని మీద మోపెను" (యెషయా 53:4-6).

సిలువ వార్తను విని ఐతియోపీయా ఘనుడు కదలింపబడి క్రైస్తవు డయ్యెను (అపొ.కా. 8:29-39). క్రైస్తవులైన మనందరం ఆ సిలువ వార్తను గూర్చి ఒకప్పుడు కదలింపబడినవారమే. మనము క్రీస్తువైపు, ఆయన సిలువ వైపు ఆకర్షింపబడితిమి. (యోహాను 12:31). అయితే సంఘము లోపల, బయటనున్న అనేకులు సిలువ వలన కదిలింపబడుటలేదు. సిలువను గూర్చిన వార్త అనేకులకు వెర్రితనముగా యున్నదని అపొస్తలుడైన పౌలు వ్రాసెను.

నశించినవారికి అది అడ్డుబండగా యున్నది (1 కొరింథీ 1:18-23). కల్వరిని గూర్చి మనము ఏడ్చుట మానివేసాము, గనుక సిలువను గూర్చి కన్నీరు కార్చ లేకపోతున్నాం! సిలువను గూర్చిన వార్త నిన్ను కదిలించడం లేదంటే, అది నీ ఆత్మ నాశనానికి వేచియున్న ఒక గుర్తు.

రెండవదిగా, నీ మొదటి ప్రేమను కోల్పోతే అది నీ ఆత్మ నాశనానికి వేచియున్న మరొక గుర్తు. ఎఫెసులోని సంఘమునకు యేసు యిట్లు చెప్పెను: "అయినను మొదట నీకుండిన ప్రేమను వదిలితివని నేను నీ మీద తప్పు ఒకటి మోపవలసియున్నది" (ప్రక 2:4). వారు మారుమనస్సు పొంది ఆ మొదటి క్రియలను చేయాలని ఆయన హెచ్చరించెను. మనం యేసు ప్రభువును ప్రేమించాము గనుక ఆయన ఆజ్ఞలకు లోబడి రక్షింప బడితిమి, క్రైస్తవులమైతిమి. "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు" అని ఆయన చెప్పెను (యోహాను 14:15). క్రీస్తు ప్రేమ అతనిని బలవంతము చేయుచున్నదని పౌలు చెప్పెను. అది అతన్ని కదలించెను, పురికొల్పెను (11 కొరింథీ 5:14). నేటికిని పరిశుద్ధులకు అది అట్లే చేయును. ఆయనే మొదటవారిని ప్రేమించెను గనుక క్రైస్తవులు క్రీస్తును ప్రేమింతురు (1 యోహాను 4:19). రోమా 5:6-9ను కూడా చూడుము. మన పూర్ణత్మతోను, మనస్సుతోను, శక్తితోను దేవుని ప్రేమించాలని మనము ఆజ్ఞాపింపబడితిమి (మార్కు 12:30-31). చాలమంది క్రైస్తవులు ప్రేమవలన పురికొల్పబడుట లేదు. అపరాధ భావము వలన వారు చేయునది చేస్తారు. క్రీస్తును ప్రేమింపనివారు శపింపబడుదురు (1 కొరింథీ 16:22). క్రీస్తే నీ మొదటి ప్రేమ ఇప్పుడు కాకపోతే, నీ ఆత్మీయ నాశనము క్షితిజముపైనే యున్నదని గమనించుము.

మూడవదిగా, సంఘరాధనలు నీకు చీకాకుగా యుంటే, నీ ఆత్మీయ నాశనం పొంచియున్నట్లే. ముగింపు ప్రార్థన వరకు కనిపెట్టలేని వారు కొందరుంటారు. ఆరాధనలో వారు నిద్రపోతారు. లేదా ఏవేవో వ్రాసుకొంటారు. లేదా ప్రక్కవారితో కబుర్లాడుతారు. మరికొందరు పాటలు పాడేటప్పుడు నోరు కూడా మెదపరు. పైకి చూస్తుయుంటారు. తరచు ఫిర్యాదులు చేస్తారు. ఆరాధన అనంతరం ఎవరైనా బాప్తిస్మము పొందుచుంటే అక్కడ వారుండరు.

"ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని" యేసు చెప్పెను (మత్త 18:20). ఇప్పుడు వారు ప్రభువు సముఖమందు ఉండుటకు ఇష్టపడరు. పరలోకానికి వెళ్లాలని ఎందుకు అనుకొంటారు? "యెహోవా మందిరమునకు వెళ్లుదమని జనులు నాతో అనినప్పుడు నేను సంతోషించితిని" అని దావీదు పలికెను (కీర్తన 122:1). క్రైస్తవులు పైనున్న వాటిమీదనే మనస్సుంచుకోవాలి (కొలస్స 3:1-2). సంఘారాధనలు నీకు చీకాకుగా యుంటే నీ ఆత్మీ నాశనానికి అదొక గుర్తు.

నాల్గవదిగా, ఆత్మల రక్షణకొరకు ఆసక్తి కొరవడితే ఆత్మీయ నాశనానికి వేచియున్న అదొక గుర్తు అని గమనించాలి. గతంలో చాలమంది క్రైస్తవులు ఆత్మలను సంపాదించేవారు. అది మంచిది. గాని మనం గతంలో జీవించలేము. మనం ప్రస్తుతాన్ని జీవిస్తు భావికాలం కొరకు ఎదురుచూడాలి. క్రీస్తువలె యుండాలంటే మనం ఆత్మలు సంపాదించాలి. "నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెను" అని యేసు చెప్పెను (లూకా 19:10). సర్వసృష్టికి సువార్త ప్రకటించాలని ఆయన తన ప్రజలనా దేశించెను (మార్కు 16:15-16). ఒక ఊరిలో యున్న ఆత్మలన్నిటిని బోధకుడు ఒక్కడు మాత్రమే సంపాదించలేడు. మనం మన సహోదరుని కావలివారము (ఆది.కా. 4:9). ఒక జట్టుగా మనం కలిసి పనిచేయాలి (అపొ.కా. 8:4).

ఈ లోక సంగతులతో సంతృప్తి జెందువారమైతే అదికూడ మన ఆత్మీయ నాశనము యొక్క గుర్తు అగును. "ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి" యని భక్తుడైన యోహాను వ్రాసెను (1 యోహాను 2:15). "ఈ లోక స్నేహము దేవునితో వైరమని మీరెరుగరా! కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును" అని యాకోబు చెప్పాడు (యాకోబు 4:4). "దేమా, యిహలోకమును స్నేహించి నన్ను విడిచివెళ్లెను" అని పౌలు దేమా అనునతని గూర్చి వ్రాసాడు (11 తిమో 4:10). ఈ జీవ సంబంధమైన విచారముల చేతను, ధన భోగముల చేతను నిండియున్నవారి హృదయాలలో దేవుని

వాక్యము అణగారిపోవును (లూకా 8:14). క్రైస్తవులు భూమిమీద కాదుగాని, పరలోకములో ధనమును కూర్చుకొందురు (మత్తయి 6:19-21). మనం ఈలోక సంగతులను గాక, పైనున్నవాటినే వెదుకవలెను (కొలస్స 3:1-2). ఈలోక సంగతులు సంతృప్తి కలుగజేయనేరవు. ఈ పాఠాన్ని మనం ఎందుకు నేర్చుకోలేము? ఈలోకములోని ధనం అంతటికంటే ఒక ఆత్మ యొక్క విలువ గొప్పది (మత్తయి 16:26). ఈ లోకాశ, శరీరాశ, నేత్రాశ, జీవపుడంబము అనునవి ఒకని నరకమునకు కొంచుపోవును. మనము దేవునికి సిరికి దాసులుగా యుండజాలము (మత్తయి 6:24).

చివరిగా మనం చేయవలసినది చేయకపోవడం మనం ఆత్మల నాశనానికి వేచియున్న గుర్తు అని గమనించాలి. "మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును" అని యాకోబు 4:17లో వ్రాయబడి యున్నది. దేవుని యెడల, సాటిమానవుని యెడల తమ బాధ్యతలేమిటో అనేకమంది క్రైస్తవులెరుగుదురు. అయినను అలక్ష్యము చేయుదురు. అలక్ష్యమే అవిశ్వాసమని మనం తెలిసికోవాలి. దేవుని చిత్తాన్ని జరిగించుటకు మనం ఆలస్యం చేస్తే, ఆయన చెప్పినది వెంటనే చేయాలని మనం నమ్ముటలేదని యర్థం. మన అవిశ్వాసాన్ని బట్టి దేవుని అబద్ధికునిగా చేయుదుము (1 యోహాను 5:10).

అలక్ష్యము వలన దేవుని శోధించువారమవుతాము. ఆయన సహనమును శోధించిన వారమవుతాము. "మనము ప్రభువుని శోధింపక యుందము; వారిలో కొందరు శోధించి సర్పముల వలన నశించిరి" సహనం సమాప్తమవుతాది. నోవహు జల ప్రళయములో యిది మనకు గోచరమవుతాది. అన్యజనుల విషయమై ఆయన మనస్తత్వంలో యిది గోచరమవుతాది (రోమా 1:24, 26, 28).

ఆలస్యం అవిధేయతయే. "మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయని వానికి పాపము కలుగును" అని మనం మరల చెప్పకొనవచ్చును (యాకోబు 4:17). ఆలస్యం ఒక అడ్డుబండ. "మనలో ఎవడును తన కోసరమే బ్రదుకడు, ఎవడును తన కోసరమే చనిపోడు" (రోమా 14:7). మనందరికీ పలుకు

బడియున్నది, అది మంచిదైనా, చెడ్డదైనా కావచ్చు. ఆలస్యం చేస్తే విఫలమైనట్లే, "మనము సత్యమును గూర్చిన అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసిన యెడల పాపములకు బలి యిక ఉండదు గాని న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయు విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును" (హెబ్రీ 10:26-27).

ఈ నాశనకరమైన మేఘములు నీ క్షితిజములో యున్నాయా? అట్లయితే క్రైస్తవుడము కమ్ము. లేదా త్రోవ తప్పిపోతే, దొడ్డిలోనికి తిరిగి రమ్ము!!

- జాన్ స్టేసి

# బోధకుల పని

*(The work of Preachers)*

సువార్త బోధకునిగా ఉండాలంటే, ప్రజలను దేవునివైపు మళ్లించాలనే ఆసక్తి కలిగి యుంటే, బోధించాలనే ఆశ ఒకడు కలిగి యుండాలి, మరియు అతనికి సామర్థ్యము కూడ ఉండాలి. కొందరికి సహజ సిద్ధముగా మాట్లాడే సామర్థ్యముండవచ్చును. గాని ఒకడు బోధకుడు కావాలంటే అంతకన్నా ఎక్కువ అతడు కలిగి యుండాలి. దేవుని యెడల మానవుని యెడల నిజమైన ప్రేమ అతడు కలిగి యుండాలి. త్యాగపూరితమైన జీవితం జీవించుటకు, పని చేయుటకు అతడు ఇష్టపడాలి. తనపని నిమిత్తము పరిశ్రమించాలి, తగిన శిక్షణ పొందాలి. బహిరంగముగా మాట్లాడుటకు తగిన శిక్షణ పొందాలి. బోధకుడు దేవుని వాక్యంతో పనిచేయును, ఆత్మలతో పనిచేయును గనుక తన పనిని బాగుగా నిర్వర్తించువాడై యుండాలి.

క్రీస్తు ప్రభువు సంఘములో "అద్భుత పిలుపు" అంటూ యేమీలేదు. బోధించడానికి లైసెన్సుగాని, అనుమతిగాని ఎవరి నుండీ పొందనవుసరం

లేదు. అంటే బోధించాలని ఎవరునుకొంటే వారు బోధింపవచ్చునా? అని నీవడుగవచ్చును. ఒక విధంగా అది రైటే. అంటే ఒకడు క్రీస్తు సంఘసభ్యుడై యుండి, నమ్మకమైన సభ్యుడైయుండి, బోధించాలనే కోరిక గలవాడైతే, సహోదరులు అంగీకరిస్తే అతడు బోధింపవచ్చును. అతని సేవను ఒక స్థానిక సంఘము వినియోగించుకొనలేకపోతే, యితరులు అతని వాడుకొనవచ్చును. గనుక బోధించడానికి అనుమతి ఇక్కడ సమస్యకాదు గాని, బోధించడానికి తగురీతిగా ఒకడు సిద్ధపడి యున్నాడా యనునది.

ఈ రకమైన పనికి ఒక బోధకుడు ఎందుకు సిద్ధపడాలి? ఏలయనగా అది అతి తీవ్రమైన ఆత్మీయ కృషి. అది కష్టమైనపని. రాత్రనక, పగలనక చేయుపని. బోధకుని పని అంతా సుఖతరమైనది కాదు; మంచము మీద పండుకొని దొర్లుటకాదు; తినిత్రాగుటకాదు; ఎవరికీ జవాబు చెప్పనక్కరలేని పనికాదు. బోధించుట యనగా అతడు నిష్కపటముగా పనిచేయాలి, బోధించుటకు తరుణములను వెదకాలి. అతడు మనుష్యులను గృహాలను దర్శించాలి, రోగులను ఆదరించాలి, వారి కొరకు ప్రార్థించాలి. ప్రజ సమస్యలలో సహాయపడాలి, క్రీస్తు కొరకు ఆత్మలను సంపాదించాలి, యువకులకు బోధించాలి, వారిని బోధకులుగా తయారుచేయాలి. కొందరు అతనిని తిరస్కరించవచ్చును; అతని విశ్వాసమును బట్టియు, పనిని బట్టియు హింసలుకూడా పొందవచ్చును.

బోధించుటలో యున్న సంగతులను అర్థం చేసికొనాలంటే అపొస్తలుల కార్యములు గ్రంథమును చదువుము. 3,4 అధ్యాయాల్లో పేతురు యోహానులను గూర్చి చదువుము. వారొక కుంటి వానిని అద్భుతరీతిగా స్వస్థపర్చగా యూదుల పెద్దలు, ప్రధాన యాజకులు వారిని పిలచి యేసు నామమును బట్టి వారు బోధించకూడదని వారికాజ్ఞాపించిరి. తరువాత వారు కొట్టబడి చెరసాలలో వేయబడిరి. అయితే వారు బోధించుట మానలేదు. "పేతురు యోహానులు వారిని చూచి - దేవుని మాటవినుట కంటే మీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పడి; మేము కన్న వాటిని విన్న వాటిని చెప్పకయుండలేమని వారికి ఉత్తరమిచ్చిరి" (అపొ.కా. 4:19-20), తరువాత వారు, "మనుష్యులకు కాదు దేవునికే మేము లోబడవలెను

గదా" యని వారికి చెప్పిరి (అపొ.కా. 5:29). "ఆ నామము కొరకు అవమానము పొందుటకు పాత్రులని యెంచబడినందున వారు సంతోషించుచు మహాసభ యెదుట నుండి వెళ్లిపోయి ప్రతి దినము దేవాలయము లోను ఇంటింటను మానక బోధించుచు యేసే క్రీస్తని ప్రకటించు చుండిరి" (అపొ.కా. 5:41-42). తరువాత సౌలును చూస్తే అతడు క్రీస్తు సంఘమును ఘోరముగా హింసించాడు. కాని తరువాత అతడు క్రైస్తవుడయ్యాడు. అతని పేరు పౌలుగా మార్చబడింది, అపొస్తలుడయ్యాడు, అయితే అపొస్తలుల కార్యముల గ్రంధమును చదివితే క్రీస్తు కొరకు ఎన్నెన్ని హింసలు పొందాడో తెలిసికొనవచ్చును (అపొ.కా. 8, 9 అధ్యాయాలు).

అపొస్తలులే కాదు, క్రీస్తును ప్రకటించినందుకు అనేక మంది హింసలు పాలయ్యారు. అవును గాని అదంతా అన్యాయం అక్రమం ప్రబలియున్న పూర్వకాలంలో జరిగిందని నీవనవచ్చును. నాటికి నేటికి కొంతతేడా యున్న దనుట సత్యమే. నాడున్న హింసలు నేడు లేవనుట కూడ నిజమే. గాని నీవు నిలబడి ఏదైనా మంచి చేయలన్నా, క్రీస్తును ప్రకటించాలన్నా, ఆయన రాజ్యమును విస్తరింపజేయాలన్నా, నిన్ను వ్యతిరేకించువారు కొందరు ఈనాడు కూడ తప్పక యుంటారు. "క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించు వారందరు హింసపొందుదురు" అని పౌలు చెప్పాడు (2 తిమోతి 3:12). అది ఆనాడు సత్యమే, ఈనాడును సత్యమే. విషయం యేమంటే, అపొస్తలుల విశ్వాసము ఆనాడు వారు పొందిన శ్రమలవలన పరీక్షింపబడింది. అట్టి కష్టములనెదుర్కొనడానికి వారికి బలమైన విశ్వాసముండి యుండాలి. అలాగే ఈనాడును, మనం యెవరిని సేవించుచున్నామో తెలిసికోవాలి. ఎందుకు సేవించు చున్నామో తెలిసికోవాలి. మరియు ఆ సేవలో నమ్మకముగా యుండాలి. ఆనాడు వారు పొందిన శ్రమలను మనం పొందబోమని ఆశించుదాం. గాని ఒకవేళ అట్టివి సంభవిస్తే ఆ పరీక్షలో నిలబడి నమ్మకముగా ప్రభువు సేవ చేయుదమని ఆశించుదాం.

సువార్త బోధకునిగా ఉండాలంటే దానిలో ఎంతో ఇమిడి యున్నదని నీవు గమనించేయుంటావు. అతడు కృషి చేయడానికి, సేవచేయడానికి యున్నాడు. గాని సోమరికాకూడదు. ఇతరులకు సహాయం చేయడానికి

సిద్ధపడి యుండాలి. తనకు వచ్చే జీతాన్ని బట్టి అతడు పని చేయుగంటలు లెక్కించకూడదు. అతడు తక్కువ చేయడానికి కాదుగాని ఎక్కువ చేయుటకు ఎదురు చూడాలి.

బోధించడం, కూటములు జరిపించడం, వ్యక్తిగత సేవచేయడం, ఆత్మలను రక్షించడం, సువార్తకు లోబడువారికి బాప్తిస్మమియ్యడం, మొదలగు పనులకే గాక బోధకుడు పెండ్లిండ్లు చేయడం, భూస్థాపన చేయడం వంటి పనులు కూడ చేయవలసివస్తాది. పెండ్లిండ్లు చేయాలంటే ప్రభుత్వము నుండి అతడు ముందుగా పట్టా సంపాదించుకొని యుండాలి. పెండ్లి చేసేటప్పుడు వధూవరులు లేఖన ప్రకారము పెండ్లికి అర్హులో కాదో ముందే తెలిసికోవాలి. అంటే లేఖన విరుద్ధముగా విడాకులు పుచ్చుకొన్నవారో, లేక ఇంతకు ముందే పెండ్లాడిన వారో కాదో తెలిసికొని తగు జాగ్రత్త వహించాలి. క్రైస్తవులు క్రైస్తవేతరులను వివాహమాడకుంటే మంచిది.

భూస్థాపన సమయంలో చనిపోయినవారి విషయంలో తీర్పరిగి ప్రవర్తించకు. వారిని నీవే నరకానికో పరలోనికానికో పంపించేయకు. అది నీ పనికాదు. నీ వర్తమానం బ్రదికిన వారినుద్దేశించి యుండాలి, వారిని ఓదార్చాలి. రాబోవు మరణమును గూర్చి తీర్పును గూర్చి వారు సిద్ధపడునట్లు నీవు ప్రోత్సాహించాలి.

బాప్తిస్మము విషయంలో, విదేశీయులు వచ్చువరకు వాటిని (వారిని) ఆపుచేయకు, విదేశీయులు నీవు సహాయం ఇచ్చుచున్నను నీవా పని చేయకూడదు. ప్రజలకు నీవు సరిగ బోధిస్తే, వారు బాప్తిస్మము పొందగోరితే వెంటనే వారికి బాప్తిస్మమియ్యవలెను. ఎవరి రాక కొరకు వారు, నీవు కనిపెట్ట నవుసరం లేదు.

ప్రసంగాలు తయారుచేసుకోడానికి, చదువుకోడానికి నీకు సమయం అవుసరం. గాని ఉన్న సమయాన్నంతా నీ ఆఫీసులోనే గడిపేయకు, గాని ప్రజల మధ్యకు వెళ్లు, వారికి ఉపదేశించు, బోధించు, సువార్త ప్రకటించు. బోధకునిగా అదే నీ పని.

- జె.సి. ఛోట

ఉపమానమాలిక:

# పరిసయ్యుడు - సుంకరి

*(The Pharisee & The Publican)*

## లూకా 18:9-14

"తామే నీతిమంతులని నమ్ముకొని యితరులను తృణీకరించు కొందరితో యేసు ఈ ఉపమానము చెప్పెను - ప్రార్థన చేయుటకై ఇద్దరు మనుష్యులు దేవాలయమునకు వెళ్లిరి. వారిలో ఒకడు పరిసయ్యుడు, ఒకడు సుంకరి. పరిసయ్యుడు నిలువబడి - దేవా నేను చోరులను అన్యాయస్థులను వ్యభిచారులునైన యితర మనుష్యులవలెనైనను, ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. వారమునకు రెండు మారులు ఉపవాసము చేయుచు నాసంపాదన అంతటిలో పదియవ వంతు చెల్లించు చున్నానని తనలో తాను ప్రార్థించుచుండెను. అయితే సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశము వైపు కన్నులెత్తుటకైనను ధైర్యము చాలక రొమ్ము కొట్టుకొనుచు, దేవా పాపినైన నన్ను కరుణించుమని పలికెను" (లూకా 18:9-14).

ఈనాడు ప్రజలు చేయుచున్న ప్రార్థనలను యేసు ప్రభువు చెప్పిన ఈ ఉపమానము వర్ణించుచున్నది. యూదులలో యున్న మతపరమైన, సాంఘికపరమైన రెండు విపరీత పరిస్థితులు ఇక్కడ చెప్పబడినవి: పరిసయ్యులు, సుంకరులు. అన్నీ మంచి పనులు చేస్తూయున్న ఈ పరిసయ్యుడు దేవునికి మానవునికి వినబడేలాగున ఎందుకు ప్రవర్తించాడు; మరియు ఘోరపాపియైన సుంకరి దేవుని ఆశీర్వాదముల నెందుకు పొందాడు? ఒకడు తనకు తానే నీతిమంతుడననుకొన్నాడు, పరులను తృణీకరించాడు. మరియొక్కడు తన్ను తానే దేవునియెదుట తగ్గించుకొన్నాడు. అందువలన హెచ్చింపబడ్డారు.

## పరిసయ్యుని ప్రార్థన

పరిసయ్యుని మనస్తత్వము ఈలాగున్నది: అతడు క్రమముగా ప్రార్థనకు వెళ్లేవాడు. అతడు దేవాలయమునకు వెళ్లి తనకు తానే మెచ్చుకొనుచు ప్రార్థన చేసాడు. దేవాలయములో యున్న ప్రజలకు వినబడేలాగున ప్రార్థించాడు. మరియు అతడు గర్విష్టుడుగా కనబడుచున్నాడు. అతడు దేవునికిచ్చిన ఘనత

యేమీలేదు. అంతేకాదు అతడు చోరుడు, జారుడు, అన్యాయస్థుడు కానందుకు, ఈ సుంకరివలె లేనందుకు స్తుతి చెల్లించాడు. వారానికి రెండు మారులు ఉపవాసము చేయుచు తన యాస్థి అంతటిలో పదియవవంతు చెల్లించుచున్నాడు. దీని యంతటిలోను రావలసిన ఘనత తనకేగాని దేవునికి కాదన్నట్లు అతడు ప్రార్థించాడు. నేను యితర మనుష్యులకంటె ఘనుడను ధర్మశాస్త్రము కోరుచున్న దానికంటె ఎక్కువ చేయుచున్నాను ధర్మశాస్త్రము సంవత్సరానికి కొక మారు ఉపవాసముండాలని చెబితే నేను వారానికి రెండుసార్లు ఉపవాసము చేయుచున్నాను. ధర్మశాస్త్రము ధాన్యములోను, పశువులలోను, నూనె, ద్రాక్షారసములోను పదియవంతు కోరితే నేను నా సంపాదన అంతటిలో పదియవ వంతు చెల్లించుచున్నాను అని అతడు ప్రార్థించాడు. ఈ పరిసయ్యుడు తనను తానే నమ్ముకొని, ప్రేమించి యితరులను ద్వేషించాడు. తన గొప్ప ఎంత చెప్పకొనినా అతని హృదయాన్ని దేవుడెరుగును.

## సుంకరి ప్రార్థన

సుంకరి అయితే దూరముగా నిలుచున్నాడు. విరిగి నలిగిన హృదయాన్ని, వినయాన్ని వ్యక్తపరచాడు. అతడు దూరముగ నిలుచుండి ఆకాశము వైపు కన్ను లెత్తుటకైనను ధైర్యము చాలక యున్నాడు. నేను ప్రార్థించుటకు అయోగ్యుడనని ఎంచుకొన్నాడు. మరల అతడు రొమ్ము కొట్టుకొన్నాడు. దేవుని సన్నిధిలో నిలవడానికి ధైర్యము చాలక యున్నాడు; నిజానికి తాను పాపము చేసినందున శిక్ష తనకే రావాలని జ్ఞాపక ముంచు కొనుచున్నట్లు అగుపడు చున్నాడు. (లూకా 23:48). "దేవా పాపినైన నన్ను కరుణించుము" అని పలికాడు. పరిసయ్యునివలె ఇతడు తన ప్రార్థనలో పెద్ద ప్రసంగము చేయలేదు, ఇతరులతో పోల్చుకొని తన ఘనతను తానే పొగడుకోలేదు. గాని తాను పాపినని ఒప్పకొనుచు దేవుని కరుణ కొరకు అభ్యర్థించాడు. అపొ.పౌలు కూడ అట్టి మనస్తత్వాన్ని ఈ లాగున వ్యక్తపర్చాడు: "పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మ తగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమునై యున్నది. అట్టి వారిలో నేను ప్రధానుడను" (1 తిమో 1:15, 16). పౌలువలె ఈ సుంకరి కనికరాన్ని కోరాడు. తన దు:ఖాన్ని, దీనత్వాన్ని సాత్వికతను ఈ చిన్న ప్రార్థనలో కనబరచి

సుంకరి ధన్యతలను జీవించాడు (మత్తయి 5:3-6). ఇట్టి మనస్తత్వము గల వాని హృదయంలో దేవుడు ప్రవేశిస్తాడు. అందువలన పరిసయ్యునికంటె సుంకరి నీతిమంతుడుగా తీర్చబడి తన యింటికి వెళ్లెనని యేసు ప్రభువు చెప్పాడు (లూకా 18:14).

యేసు ప్రభువు చెప్పిన ఈ ఉపమానము నుండి మనము ఏమి నేర్చుకోగలము? మొదటిగా మన అవుసరాలనుబాగుగా ఎరిగినవారమై యుండాలి. మరియు అవి జ్యోతిర్మయుడగు తండ్రియైన దేవుని వలననే తీర్చబడునని మనం తెలిసికోవాలి (యాకో 1:17). దేవుడు చేయు సమస్త ఉపకారములకు యిచ్చు దీవెనలకు మనం అపాత్రులమని ఎంచుకోవాలి (ఆది 32: 9, 10).

## హృదయ సూచిక

ప్రార్థన ఒకని ప్రవర్తనను బయలు పరుస్తొది. అది గొప్ప హృదయ సూచికయై యున్నది. యేసు వివిధ మనుష్యుల మధ్యగల తారతమ్యాన్ని వారి ప్రార్థనలలో బయలు పరిచారు. మొదటి శతాబ్దపు పరిసయ్యులు వేషధారణలోను, పై పై భక్తిలోను గొప్పవారు. అయితే ఈ ఇరవయ్యో శతాబ్దములో మన మధ్యనున్న పరిసయ్యులు వారికేమీ తీసిపోరు. నిజమైన ప్రార్థన వేరు, తన్ను తాను పొగడుకొనుట వేరు. ప్రార్థనలో యధార్థత కనబడాలి. "ప్రభువా నిన్ను నమ్ముచున్నాను; నాకు అపనమ్మకముండకుండ సహాయము చేయుము" అనే తత్వం మనకుండాలి (మార్కు 9:24).


కొందరు దేవునికి ప్రార్థించరు గాని తమ కొరకు తామే ప్రార్థించు కొంటారు. ఇక్కడ పరిసయ్యుడు దేవునికి ప్రార్థించుట మాని, తన సంతృప్తి కొరకు తానే ప్రార్థించుకొన్నాడు. పేతురు చెరసాలలో యున్నప్పుడు సంఘమయితే అతని కొరకు అత్యాసక్తితో ప్రార్థించినది (అపొ.కా. 12:35).

విజ్ఞాపన ప్రార్థన యొక్క సారాంశమై యున్నది: మనం అడగాలి, వెదకాలి, తట్టాలి అని యేసు ప్రభువు బోధించారు (మత్త 7:7-11). కొందరు ప్రార్థన చేసేటప్పుడు యితరులను దెబ్బకొట్టాలని, వారి మనసులు గాయపర్చాలని ప్రార్థిస్తారు. యితరుల దోషముల నెంచుచు మనం దేవునికి ప్రార్థించలేము. పరిసయ్యుడు సుంకరిని గమనిస్తూ ప్రార్థించాడు. సుంకరి యొక్క జీవిత విధానముపై ఆధారపడి దేవుని యెదుట తన జీవితాన్ని వ్యక్త

పరచి కృతజ్ఞత చెల్లింపజూచాడు. నేను ఈ సుంకరివలె ఉండనందుకు కృతజ్ఞతస్తుతులు చెల్లించుచున్నాను అని అతడు ప్రార్థించాడు! మన ప్రార్థనలు వినబడాలంటే మనము ఒకరి అపరాధములు ఒకరు క్షమించుకోవాలి (మత్తయి 6:12-15). యేసు తనను సిలువ వేయుచున్న వారిని చూచి "తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమింపుమని ప్రార్థించాడు" (లూకా 23:34). స్వనీతిపరుడు, స్వీయ తృప్తి పొందినవాడు ప్రార్థించలేడు. ప్రార్థన యొక్క నిజమైన అవసరత వానికి కనబడదు. సుంకరి వలె దేవా పాపినైన నన్ను కరుణింపు అని ప్రార్థించడం మనం నేర్చుకొందుము గాక!

మనం యేసు ప్రభువునందు విశ్వసించాలి, పాపము విషయమై మారు మనస్సు బొందాలి, యేసే దేవుని కుమారుడని ఒప్పకొని పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొందాలి. విరిగి నలిగిన హృదయం కలిగి జీవిస్తూ ప్రభువును సేవించాలి. ఆయన కృప కొరకు కనిపెట్టాలి.

- జాషువా గూటం




గమనిక : సత్యవాక్కు కావలసినవారు సంవత్సరమునకు 30/- రూ॥లు చందా విధిగా పంపించవలయును.

Satya Vani, P.O.Box - 80, Kakinada - 533 001.

వాక్యములతోను చెప్పదలచిన అంశమును ఆయన ఎంతో చక్కగా వివరిస్తున్నారు. క్రైస్తవేతరులకు కూడా ఈ కార్యక్రమం ప్రయోజనకరమని తలస్తున్నాను. క్రొత్తజన్మ, సువార్తప్రసంగములు అనే పుస్తకాలు తప్పక పంపించండి".

- యమ్. మంగిరాజు, గోకవరం.

"సహోదరులు జాషువాగూటం గార్కి, వందనములు. మీరు ప్రకటించుచున్న రేడియో ప్రసంగాలను బట్టి అనేక వేలమంది సత్యమును తెలిసికొనుచున్నారనుటలో అతిశయోక్తిలేదు. నేడు టి.వి. ద్వారా మీరు ప్రకటించుచున్న సత్యసువార్త వలన అనేక వేల మంది మతశాఖలవారు, అనేక లక్షల కొలది హిందువులు మీరు ముఖాముఖిగా అందించుచున్న సత్యమును బట్టి మార్పు జెందు చున్నారు. గనుక మీకు వందనములు. ప్రతి శనివారం మా కుటుంబము, మరియు సంఘస్థులు కూడా 'తేజ' లో మీరందించుచున్న వర్తమానముల వలన గొప్ప సంగతులు తెలిసికొనచున్నాము".

- వై. వెంకట రెడ్డి, పొందూరు, శ్రీకాకుళం జిల్లా.

"అయ్యా, మీరు సమర్పిస్తున్నా సత్యవాణి కార్యక్రమాలు మా జీవితానికి ఎంతో మార్పునిస్తున్నాయి. శనివారం రాగానేచాలు ఉదయం 6:30 కెల్లా టి.వి. నుండి కదలను. తేజ ఛానల్‌లో మీరు సమర్పిస్తున్నా సత్యవాణి ప్రసంగములు హృదయాన్ని ఆకట్టు కొంటున్నాయి. మీ సమాచారం విని ఆత్మీయంగా ఎదగాలని ఆశపడు చున్నాను".

- యస్. సైమన్ రాజు, పెదవాల్తేరు.

"దైవజనులు, సహోదరులు జాషువాగూటం గార్కి నమస్కారములు. ప్రతిశనివారం సత్యవాణి టి.వి. కార్యక్రమం చూస్తున్న లక్షలలో నేనొకడిని. ఎన్నో ఆత్మీయ పాఠములు తెలియని క్రొత్త సంగతులు మీ ప్రసంగముల ద్వారా వినుచున్నాను. బైబిలు యొక్క పవిత్రతను గూర్చి, జ్ఞానం గూర్చి, వినూత్నతను గూర్చి 23-8-03 శనివారం చక్కగా వివరించారు. వచ్చే శనివారం కొరకు కనిపెట్టు చున్నాను. మీకు మీ సత్యవాణి కార్యవర్గం వార్కి నా నిండు వందనములు".

- టి. వందనం, మల్కాపురం, విశాఖ.

"జాషువా గూటం గార్కి, ప్రభువునందు వందనములు. ప్రతి శనివారం తేజ ఛానల్‌లో దేవుని వర్తమానములు వాక్యానుసారంగా బహుస్పష్టంగా, అరుపులు గావు కేకలు లేకుండా తేట తెలుగులో వివరించు చున్నారు. ప్రభువు మీకు, మాకు అనుగ్రహించిన యీ తరుణం కొరకు ధన్యవాదములు. సత్యారాధన, ప్రార్థన, ప్రభువు బల్ల పరలోక ప్రార్థన, ఆరాధనలో వాద్యములు యిత్యాది విషయములను గూర్చి విపులంగా క్రొత్త నిబంధన సత్యాల వివరణ చాల బాగుంది. సత్యాన్వేషులందరు వాస్తవాన్ని తెలిసికొని సర్వసత్యములోనికి తద్వారా నడిపించబడుదురనియే ఆశిస్తున్నాను. మీ ప్రసంగమాల పంప మనవి".

- కె. యస్. సంగీతరావు, హైదరాబాదు.

'సత్యవాణి' టి.వి. కార్యక్రమాలు ప్రతి శనివారం ఉదయం 6:30 నుండి 7:00 వరకు మీ బంధుమిత్రులతో కలిసి టి.వి. ద్వారా సువార్తను వినండి.

❊ ❊ ❊

RNI Regd. No. 69973/98
Postal Regd. No. VM/KD/02

From:

SATYA VAKKU
P.O. Box 80,
Kakinada - 533 001

To

Edited & published by Joshua Gootam Printed by him at Satya Vani Publications, Sambhamurthy St. Kakinada-533 004.